# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మార్చి 14 శుక్రవారం 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 230

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

## మరోమారు భగ్గుమన్న పసిడి ధర

రూ.600 పెరిగి రూ.89,450కి చేరిక





2లో

## అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాటల యుద్ధం

బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల విమర్శలు, ప్రతివిమర్శలు


సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మండిపాటు

సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్

## ఆమ్ ఆద్మీకి వరుస షాక్‌లు

మనీష్ సిసోదియా, సత్యేందర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు

రాష్ట్రపతి అనుమతి ఇచ్చినట్లు సమాచారం



2లో

# తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

**హైదరాబాద్:** తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, భారాస నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.

దాసోజు శ్రవణ్ ఎట్టకేలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం దక్కించుకున్నారు. గతంలో గవర్నర్ కోటాలో దాఓజును నామినేట్ చేసినా ఆనాటి గవర్నర్ తమిళసై తిరస్కరించడంతో ఆయన అవకాశం కోల్పోయారు.



2లో

# తెలంగాణలో 'భారత్ సమ్మిట్'

ఓబామా లాంటి ప్రముఖుల హాజరు

60దేశాల ప్రతినిధులకు ఆహ్వానం

కేంద్రాన్ని అనుమతి కోరాం: రేవంత్ రెడ్డి

భారత్ సమ్మిట్‌కు అనుమతులివ్వండి! హైదరాబాద్ వేదికగా ఏప్రిల్‌లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోతున్న భారత్ సమ్మిట్‌కు కేంద్రం నుంచి అనుమతులు ఇప్పించాలని విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.

# 15 నుంచి ఒంటిపూట బడులు



**హైదరాబాద్:** తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్ట్ ఆదేశించారు.

# కాంగ్రెస్‌ది మోసాల పాలన



**కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదని... మోసాల పాలన అని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు.**

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదని... మోసాల పాలన అని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. పది రకాల పంటలకు బోనస్ ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి ఇప్పుడు సన్నబియ్యానికే పరిమితం చేశారని, కౌలురైతులకు గుర్తింపు కార్డులివ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా గురువారం ఏలేటి మాట్లాడుతూ... "రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో రుణమాఫీ లెక్క రూ.49 వేల కోట్లు అని తేలితే... సీఎం మాత్రం గాంధీభవన్‌లో రూ.42 వేల కోట్లు సరిపోతాయన్నారు. గవర్నర్ ప్రసంగంలో రూ.26 వేల కోట్లతో రుణమాఫీని పూర్తి చేశామని చెప్పించడం బాధాకరం. పేదల ఇళ్లు కూలుస్తున్న హైడ్రా బడాబాబుల జోలికి వెళ్లడం లేదు. పాతబస్తీకి వెళ్లే ధైర్యముందా? గతంలో ప్రభుత్వమే అనుమతిచ్చిన ఇళ్లను ఇప్పుడెలా కూలుస్తారు? నాడు అనుమతులిచ్చిన అధికారులపై కేసులు పెట్టాలని హైకోర్టు ఆదేశించినా అమలు చేయడంలేదు.

# సభాధ్యక్షుడి బాధ్యత సభను ఆర్డర్‌లో పెట్టడమే...





- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు
- ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్
- సమావేశాలు ముగిసేవరకు వేటు
- జగదీశ్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు
- దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క
- ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్

**నన్ను ప్రశ్నించడమే సభా సంప్రదాయాలకు విరుద్ధం: స్పీకర్ స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ సభా సంప్రదాయాలను కాడాపాలని...సభను తప్పుదోవ పట్టించడం మంచిది కాదని అన్నారు. జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ ఏ సభా సంప్రదాయాలకు విరుద్ధంగా మాట్లాడానో ముందుగా చెబితే ఆ తర్వాత మాట్లాడతానని చెప్పి కూర్చుకున్నారు. దాంతో 'మీరు నన్ను ప్రశ్నించడమే సభా సంప్రదాయాలకు విరుద్ధం' అని స్పీకర్ అన్నారు. స్పీకర్ సమాధానంపై తీవ్రంగా స్పందించిన జగదీశ్‌రెడ్డి.... "ఈ సభలో మనందరికీ సమాన హక్కులున్నాయని ఈ సభ మీ సొంతం కూడా కాదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు సభలో అధికార పక్షం తీవ్రంగా అభ్యంతరం తెలిపింది. ఒక్కసారిగా రగడ మొదలైంది. ఆ సమయంలో జగదీశ్‌రెడ్డిని మాట్లాడాలని స్పీకర్ కోరగా... వారందరూ కూర్చుంటేనే మాట్లాడతానని అన్నారు. "సభాధ్యక్షుడి బాధ్యత సభను ఆర్డర్‌లో పెట్టడమే. స్పీకర్ అధికారాలు ఏమిటో.. సభ్యుల హక్కులు ఏమిటో తేలాలి. అప్పుడే మాట్లాడతా" అని తీవ్ర ఆవేశంతో చెప్పారు. అధికారపక్ష సభ్యుడు లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ స్పీకర్‌కు కనీస మర్యాద ఇవ్వకుండా... ఏకవచనంతో మాట్లాడినందున వెంటనే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని కోరారు. దళిత స్పీకర్‌పై, దళితులపై మొదటి నుంచి భారాసకు చిన్నచూపు ఉందన్నారు. అధికారపక్ష సభ్యులు వియ్ వాంట్ జస్టిస్... జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు.**

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఏకవచనంతో స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన

మిగతా 2లో

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# మరోమారు భగ్గుమన్న పసిడి ధర

న్యూఢిల్లీ: తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పైకెగసింది. అంతర్జాతీయ మార్కెట్లలో పెరిగిన డిమాండ్ కారణంగా దేశీయంగా మరోసారి పసిడి ధర ఆకాశాన్ని తాకింది. దేశ రాజధాని దిల్లీలో గురువారం 10 గ్రాముల 99.9 శాతం స్వచ్ఛమైన పుత్తడి ధర రూ.600 పెరిగి రూ.89,450కి చేరింది. ఫిబ్రవరి 20న పసిడి ధర రూ.89,450గా నమోదైంది. మళ్లీ దాదాపు 20 రోజుల తర్వాత బంగారం ధర మళ్లీ అదే స్థాయికి చేరిందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అటు వెండి సైతం ఒక్క రోజులో కిలోకు వెయ్యి రూపాయలు మేర పెరిగింది. గత ట్రేడింగ్ సెషన్‌లో రూ.1,00,200గా ఉన్న వెండి ధర రూ.1,01,200కు చేరింది. ఇది ఐదు నెలల గరిష్ఠానికి సమానం. అంతర్జాతీయంగా చూస్తే బంగారం ఔన్సు ధర 2946 డాలర్లకు చేరింది. అమెరికాలో తాజాగా వెలువడిన ద్రవ్యోల్బణ గణాంకాలు పసిడి ధర పెరగడానికి కారణమయ్యాయి. అంచనాల కంటే తక్కువగా ద్రవ్యోల్బణం నమోదు కావడంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించేందుకు మార్గం సుగమం అవుతుంది. ఈ కారణంతోనే బంగారం వైపు పెట్టుబడులు మళ్లుతున్నాయని విశ్లేషకులు పేర్కొన్నారు.

# ఆమ్ ఆద్మీకి వరుస షాక్‌లు

**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నేతలపై కేసుల నమోదుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అనుమతి ఇచ్చినట్లు సమాచారం. దిల్లీలోని పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణంలో రూ.1300 కోట్ల మేర కుంభకోణం జరిగిందనే ఆరోపణలపై మనీష్ సిసోదియా, సత్యేందర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి అనుమతి ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ 2400 తరగతి గదుల నిర్మాణంలో స్పష్టమైన అవకతవకలు ఉన్నట్లు కేంద్ర విజిలెన్స్ కమిషన్(సీవీసీ) 2020 ఫిబ్రవరి 17న ఓ నివేదికలో పేర్కొంది. ఈ క్రమంలోనే 2022లో దిల్లీ ప్రభుత్వ విజిలెన్స్ డైరెక్టరేట్ ఈ కుంభకోణం ఆరోపణలపై దర్యాప్తునకు సిఫారసు చేస్తూ ప్రధాన కార్యదర్శికి నివేదికను సమర్పించింది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ హయాంలో మంత్రులుగా ఉన్న వీరిద్దరిపైనా ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్లు సమాచారం. గతంలో మద్యం విధానం కేసులో సిసోదియా, మనీలాండరింగ్ కేసులో సత్యేందర్ జైన్ అరెస్టయ్యి ఆ తర్వాత బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే.

# హోలీతో పాటు..రంజాన్ శుక్రవారం

హైదరాబాద్: 35 ఏళ్ల తర్వాత హోలీ పండుగ, రంజాన్ మాసములోని రెండవ శుక్రవారం ఒకే రోజు వచ్చాయని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. రెండు పండుగలు సజావుగా జరిగేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ సిటీ పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి జోన్ లోని సున్నితమైన, ముఖ్యమైన ప్రాంతాలలో పికెట్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుని జాగ్రత్తగా ఉండాలని పోలీసు అధికారులకు కోరారు. అసాంఘిక శక్తులపై, వెగాబాండ్ లపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సీపీ సూచించారు. రంగుల హోలీ తమ జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటున్నామని సీవీ ఆనంద్, డీజీ కమిషనర్ ఆఫ్ పోలీసు తెలిపారు. భాగ్యనగర వాసులకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విక్రమ్ సింగ్ మాన్ ఐపీఎస్ (అడిషనల్ సీపీ లా ఆండ్ ఆర్డర్), చైతన్య కుమార్ , జోనల్ అధికారులు పాల్గొన్నారు.

# నేడు జనసేన విజయకేతన సభ

విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్, అపర అన్న పూర్ణ డొక్కా సీతమ్మల పేర్లు పెట్టడం ద్వారా ఉమ్మడి జిల్లాకు తగిన ప్రాధాన్యం కల్పించారు. రాజకీయంగా ఇన్నేళ్లల్లో ఎన్నో ఆటుపోట్లను చూసిన జనసేనకు 2024 ఎన్నికలు కనివినీ ఎరుగని విజయాన్ని కట్టబెట్టడం, తొలిసారి అధికారంలోకి రావడంతో సాకారమైన కలను అచ్చొచ్చిన గోదావరి జిల్లా నుంచే పంచుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడే సభ నిర్వహిస్తున్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్రంలో అందరి దృష్టి పిఠాపురంపైనే పడింది. తనకు రాజకీయంగా అండగా నిలబడుతోన్న గోదావరి జిల్లాలోని పిఠాపురం నుంచే 2024లో బరిలోకి దిగారు. అఖండ మెజార్టీతో విజయం సాధించి తొలి సారి ఎమ్మెల్యేగా గెలిచి డిప్యూటీ సీఎం అయ్యా రు. ఈ నేపథ్యంలో రాజకీయంగా తిరుగులేని విజయం సాధించిపెట్టడంతో గోదావరి జిల్లా పై మరింత ప్రేమతో ఇక్కడి నుంచే తన విజయ ప్రస్థానం పంచుకోవాలని పవన్ భావిస్తు న్నారు. అటు సభలో పిఠాపురంలో తనను గెలి పించిన ప్రజలకు పవన్ ధన్యవాదాలు తెలప నున్నారు. మరోపక్క సభ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కానుంది. మొత్తం ఐదు గంటలపాటు కార్యక్రమాలు నిర్వహిస్తారు. పవన్‌కల్యాణ్ ప్రసంగంతో సభ ముగుస్తుంది. జనసేన పార్టీ పుట్టిందే ప్రజాసమస్యలపై పోరుకోసం. పార్టీ ఆవిర్భావం నుంచి అధికారంలోకి వచ్చిన వరకు ఇన్నేళ్లలో ఎన్నో సమ స్యలపై జనంకోసం జనసేన పోరాటాలు చేసింది. స్వయంగా పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ అనేక సమస్యలపై పోరాటాలను తూర్పు గోదావరి జిల్లా నుంచే ప్రారంభించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలు, అక్ర మాలపై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కదిలి అప్పటి సర్కారు వెన్నులో వణుకు పుట్టించారు. దీంతో జనం తమ సమస్యల కోసం ఎన్నోసార్లు జనసేనవైపు చూశారు. ప్రజల కోసం ప్రభుత్వాలపై ఎంత వరకు అయినా పోరాడుతుందని చేసి చూపించారు. దీంతో గడచిన అయిదేళ్లలో గోదావరి జిల్లా ప్రజల గుండెల్లో మరింతగా నాటుకుపో యింది. దీని ఫలితంగా పంచాయతీ, జడ్పీ, మున్సిపల్ ఎన్నికల్లో చిన్నచిన్న విజయాలతో జిల్లాలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో జనసేనకు టీడీపీతో పొత్తు కుదరడంతో ఆ కలయిక గోదావరి జిల్లాలో ఓట్ల సునామీ సృష్టించింది.

# సభాధ్యక్షుడి బాధ్యత

## సభను ఆర్డర్‌లో పెట్టడమే...

తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వక పోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు
కేటీఆర్, హరీష్ రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.




# తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...

జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

**న్యూఢిల్లీ:** రాబోయే 25 సంవత్సరాల్లో తెలంగాణను సమున్నతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి గురువారం కలిశారు. ఈసందర్భంగా 2025 సంవత్సరంలో హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందుతున్న రాష్టాల్లో తెలంగాణ ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్‌లో చేపట్టే కార్యక్రమాలకు తమ మంత్రిత్వ శాఖ మద్దతుగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జైశంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, నాగర్ కర్నూలు, భువనగిరి లోక్‌సభ సభ్యులు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



# తెలంగాణలో 'భారత్ సమ్మిట్'

ఓబామా లాంటి ప్రముఖుల హాజరు

60దేశాల ప్రతినిధులకు ఆహ్వానం

కేంద్రాన్ని అనుమతి కోరాం: రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ:** తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సుమారు 60 దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ
సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని చెప్పారు. భారత్ సమ్మిట్‌కు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుందని.. ఆ విషయంపైనే విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలుస్తున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలో 'మిస్ వరల్డ్' పోటీలు జరగనున్నాయని.. నెలరోజుల పాటు దీనికి సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయన్నారు. దీనికోసం రెండు రోజుల్లో అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు .విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలిసేందుకు దిల్లీ చేరుకున్న సందర్భంగా సీఎం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధము ఉందని.. ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తానెవరో తెలియ కుండానే పీసీసీ అధ్యక్షుడు, సీఎం పదవులకు ఎంపిక చేస్తారా? అని ప్రశ్నించారు. ఎవరి ట్రాప్‌లోనూ తాను పడనన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి రావడం కాదని.. అసెంబ్లీలో చర్చకు హాజరుకావాలన్నారు. డీలిమిటేషన్.. లిమిటేషన్ ఫర్ సౌత్ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి రావాల్సిన వాటిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. ఆయా అంశాలు సాధించుకురావాలనే ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నారు కాబట్టే రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు సాధించుకొని రావాలని తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. మిగతా రాష్ట్రాల కేంద్ర మంత్రులు వారి స్టేట్స్ కు కావాల్సినవి సాధించుకుంటున్నారని చెప్పారు. కిషన్ రెడ్డి మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తాను ప్రధానిని ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన అడుగుతున్నానని చెప్పారు. కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులపై విన్నవిస్తున్నట్టు చెప్పారు. మెట్రోకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపితే పనులు మొదలవుతాయని అన్నారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ కు గేమ్ చేంజర్ గా మారనుందని అన్నారు. పదేండ్లలో కేసీఆర్ ఒక్క పాలసీ కూడా తేలేదని, తాను చేసినన్ని ఎవరూ చేయలేదని అన్నారు. నిరుద్యోగాన్ని 8.8 శాతం నుంచి 6.2శాతానికి తగ్గించగలిగానని అన్నారు. 2.2 లక్షల కోట్ల పెట్టుడులు తెలంగాణకి తెచ్చామని వివరించారు. పన్ను వసూళ్లు లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్ లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బిఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాటల యుద్ధం

హైదరాబాద్: అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. స్టేచర్ అంశంపై ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. రేవంత్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదంటూ హస్తం నేతలు హెచ్చరికలు జారీ చేశారు. సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారని కాంగ్రెస్ నేతలు తెలుపగా.. రేవంత్ రెడ్డిని పిచ్చికుక్కలతో పోల్చారు బీఆర్ఎస్ శ్రేణులు. ఇంతకీ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎవరెవరు ఏం మాట్లాడాలో ఇప్పుడు చూద్దాం.

కేటీఆర్ హుందగా మాట్లాడాలి : ఆది శ్రీనివాస్

కేటీఆర్ హుందగా మాట్లాడాలని రాజకీయాల్లో హుందగా నడుచుకుంటేనే బాగుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. స్టేచర్ గురించి ముందు మాట్లాడింది కేటీఆర్ అని.. సీఎం పదవి కంటే స్టేచర్ ఇంకేమైనా ఉంటుందా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. "కేటీఆర్ మీకు నాయకుడు కావొచ్చు కానీ సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారన్నారు. తెలంగాణలో సీఎం పదవి కంటే ఇంకేమి స్టేచర్ ఉండదని స్పష్టం చేశారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవుపలికారు. కేసీఆర్ కుటుంబంలో నలుగురు పదవులు తీసుకొని వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అందుకే ప్రజలు మీ స్టేచర్‌ను దింపి... సీఎంగా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారన్నారు. 'హరీష్ రావు మీ నోరును అదుపులో పెట్టుకోండి. ఇష్టనుసారంగా మాట్లాడితే ఇక్కడ ఎవరు చూసుకుంటూ ఊరుకోరు.. 10 ఏళ్లు పందికొక్కులాగా రాష్ట్రాన్ని దోచుకున్న మీరు మాట్లాడుతున్నారా. ఈ రోజు 18 గంటలు కష్టపడి సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలి" అని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

సీఎంను అగౌరవపర్చే విధంగా హరీష్‌రావు మాటలు : బీర్ల ఐల్లయ్య

హరీష్‌రావు ముఖ్యమంత్రి కుర్చీని అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న గవర్నర్ ప్రసంగం అడ్డుకునే ప్రయత్నం చేశారని.. తెలంగాణ ప్రజానీకం గమనిస్తోందని తెలిపారు. ప్రజా ప్రతినిధుల్లా కాకుండా పందికొక్కుల్లా వ్యవహరిస్తున్నారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యం, గవర్నర్, ముఖ్యమంత్రి అంటే బీఆర్ఎస్‌కు విలువలేదన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టే స్థాయి లేని వారు ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. వీళ్ళు పది సంవత్సరాలు చేయని అభివృద్ధిలో 15 నెలల్లో చేస్తే తల ఎక్కడ పెట్టుకోవాలో తెలుస్తలేదన్నారు. 'మీలా దొంగ దీక్షలు చేయలేదు. పెట్రోల్ దొరికినా అగ్గిపెట్టె దొరకలేదు అనే విధంగా మేము చేయలే. ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.. నోరు అదుపులో పెట్టుకో. మీ బలుపు, వాపు మీ దగ్గరే పెట్టుకోండి. హరీష్ రావు తస్మాత్ జాగ్రత్త బిడ్డ. నిన్ను గ్రామాల్లో తరిమికొట్టే రోజులు ముందు ఉన్నాయి. మీరు చేసిన తప్పులు, అప్పులు సరిదిద్దుకుంటూ వస్తున్నాం. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఇది చూసి ఓర్వలేకే దిగజారుడు రాజకీయాలు. ఈరోజు రాష్ట్రం దివాలా తీయడానికి కారణం మీ మామ అల్లుళు .. సిగ్గులేకుండా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రతిపక్ష హోదా నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి' అంటూ ఐలయ్య డిమాండ్ చేశారు.

సీఎం పదవి పరువుతీస్తున్న రేవంత్ : పాడి కౌశిక్ రెడ్డి

ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతూ సీఎం పదవి రేవంత్ రెడ్డి తీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి అన్నారు. ఇలానే మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఇబ్బందులు పెడుతోందన్నారు. 4వేల పెన్షన్ వస్తుంది అనుకుంటే ఇప్పుడు 4 ఎకరాల పంట ఎండిపోతుంది అనుకోలేదని చిన్నపిల్లవాడు చెప్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. పంటలు ఎండిపోతుంటే కనీసం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వచ్చిన కరెంటు, రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ మీద ఉన్న కక్ష్యతోనే పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీళ్లు వదలకపోతే రైతులను తీసుకొని తాను రోడ్డెక్కుతా అని హెచ్చరించారు. కేసీఆర్ కంటే గొప్ప పాలన చేసే ప్రయత్నం చేయాలి కానీ ఇలాంటి పరిస్థితులు రాకూడదన్నారు. 15 నెలల స్కాంగ్రేస్ పాలన.. 15 నెలలు 15 స్కాములు జరిగాయన్నారు. ఈ స్కాంగ్రెస్ పాలలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరును ప్రజలు చూస్తున్నారన్నారు. 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ అభివృద్ధిని దేశానికి చూపెట్టారు కేసీఆర్ అని అన్నారు. సిగ్గు, శరం లేకుండా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి విమర్శిస్తున్నారని మండిపడ్డారు. సభా ప్రతిపక్ష నేత చావు కోరుతున్నారన్నారు. వందల మంది ఎల్ఓపీ లీడర్లు అయ్యారు కానీ ఎవరు కూడా చావును కోరుకోలేదన్నారు. మొరిగే కుక్కలు మొరుగుతూనే ఉంటాయని.. కొండను చూసి కుక్కలు మొరిగితే కొండకు చేటా అని అన్నారు. 'కేసీఆర్ చావాలని నువ్వు కోరుకుంటున్నావు. కానీ కేసీఆర్ చచ్చే వ్యక్తి కాదు తెలంగాణను చావు నోట్లో తలపెట్టి తెచ్చిన వ్యక్తి కేసీఆర్. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా.. ఈ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి తర్వాత అయ్యేవాడా. నీకు రాజకీయ భిక్ష పెట్టింది కేసీఆర్ అనే విషయం గుర్తు పెట్టుకో' అని అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. ప్రజలు పెడుతున్న శాపనార్థాలకు కుక్క చావు చచ్చేది రేవంత్ రెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. రైతులు రైతుబంధు రాలేదని, రుణమాఫీ కాలేదని నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయని ఒక జర్నలిస్టుకు ఇంటర్వ్యూ ఇస్తే ఆ జర్నలిస్టును బెయిల్ రాకుండా కేసులు పెట్టి జైలుకు పంపించారని.. ఇది ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రైతులు ఆనందంగా ఉండేలా పథకాల అమలు

సీతారామ ప్రాజెక్టుతో 3లక్షల ఎకరాలకు సాగునీరు

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**ఖమ్మం:** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. 'ప్రతి రైతు ఆనందంగా ఉండాలి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా అధికారులు వెంటనే స్పందించాలి' అని సూచించారు. అలాగే, 'రైతు భరోసా పథకం కింద ఈ నెలాఖరు వరకు రూ.10 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నాం' అని వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించబోతున్నాం అని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా బేతుపల్లి, లంకాసాగర్ ప్రాజెక్టులకు గోదావరి నీళ్లు చేరనున్నాయి. అలాగే, శ్రీరామ చంద్రుని కృపతో కొద్ది నెలల్లోనే గోదావరి జలాలను సాగు కోసం వినియోగించగలమని తెలిపారు. జిల్లా సత్తుపల్లి మండలం యతాలకుంట గ్రామంలో సీతారామ టన్నెల్ వద్ద వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై విశేషాలు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో సత్తుపల్లికి ప్రత్యేక గుర్తింపు ఉందని, తాను రాజకీయ చైతన్యం వచ్చినప్పటి నుండి అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో రోడ్డు మార్గాలను విస్తృతంగా అభివృద్ధి చేశామని, ప్రస్తుతం ప్రతి గిరిజన గ్రామానికి రహదారులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విద్య కోసం పిల్లలు స్కూల్స్‌కు సులభంగా వెళ్లగలిగే పరిస్థితి రావడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజలకు నమ్మకం కలిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటే పెద్దగా ఇబ్బంది ఉండదని మంత్రి అభిప్రాయపడ్డారు. సత్తుపల్లిలో ఎలాంటి సమస్యలు లేవని, స్థానిక ఎమ్మెల్యే రాగమయి ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 'పంటలు లాభసాటిగా ఉండేలా హార్టికల్చర్‌ను ప్రోత్సహించాలి. హార్టికల్చర్ చేయలేని స్థితిలో ఉంటే వరి పండించండి' అని సూచించారు. ఫామాయిల్ ధర గతంలో
రూ.1200గా ఉండేదని, ప్రస్తుతం అది రూ.20,800కి పెరిగిందని తెలిపారు. అలాగే, ఉగాది నాటికి ఖమ్మం జిల్లాలోని కల్లూరు గూడెంలో ఫామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు.

ఖమ్మం నుంచి రాజమండ్రికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం ఆగస్టు 15నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దీనితో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని, వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. 'నా మొట్ట మొదటి కోరిక సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడమే' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ సహకారంతో ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి, రైతులకు నీటిని అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సత్తుపల్లి అభివృద్ధిలో తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి.






**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.**

**టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, మార్చి 13**

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అద్భుతాలు సాధించగలరని అన్నారు. ఏ రంగంలో ఉన్న బాధ్యతలు మర్చిపోవద్దని, అందుబాటులో ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని గుర్తు చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి తెచ్చిందని, క్యాంటీన్ ల నిర్వహణ, యూనిఫాం లు కుట్టే బాధ్యతలను అప్పగించిందని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కాగా, మహిళా ఉద్యోగులు ఇంటి పనులు, ఉద్యోగ విధులను సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను, వివిధ రంగాలలో ప్రముఖంగా సేవలు అందిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, జిల్లా పౌర సంబంధాల అధికారిణి నార్ల పద్మశ్రీ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, టీఎన్జీవో జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సుమన్, శేఖర్ పాల్గొన్నారు.

# హెూళీ" పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి.

**పండగ వేళ అల్లర్లకు పాల్పడితే ఊపేక్షించం.**

**నిజామాబాద్ సీపీ సాయి చైతన్య హెచ్చరిక.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 13:**



ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబసమేతంగా హెూళీ పండుగను జరుపుకోవాలని నిజామాబాద్ సీపీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ప్రజలకు సూచించారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. హెూళీ సందర్భంగా ఆరోగ్యకరమైన సంప్రదాయ రంగులను వినియోగించాలని ఆయన అన్నారు.
శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వేడుక జరుపుకోవాలని చెప్పారు. ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు, వాహనాలపై రంగులు చల్లటం, రంగు నీళ్లను పోయడం సరికాదని అన్నారు. బహిరంగ ప్రాంతాల్లో ఇతరులను ఇబ్బందులు పెట్టడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, అల్లర్లకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఏమాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. బైక్‌లతో ర్యాలీలు చేయడం, రహదారులపై ఇష్టం వచ్చినట్లు తిరగడం చేయవద్దని హితవు పలికారు. హెూళీ పండగ నాడు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామని, మద్యం తాగి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు కారణం కావొద్దని అన్నారు. మహిళల పట్ల గౌరవంగా నడుచుకోవాలన్నారు. కమిషనరేట్ పరిధిలో సీసీటీవీ కెమెరాల నిఘా ఉంటుందని చెప్పారు.

# యువతలో "మానసిక సమస్యలు" ఆందోళనకరం.

**డిఎంహెచ్ఓ డా.పి. చంద్రశేఖర్**

**వేగుచుక్క న్యూస్, బిక్నూర్, మార్చి 13:**

నేటి సమాజంలో ప్రజల్లో, ముఖ్యంగా యువతలో మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.చంద్రశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో సోషల్ వర్క్ విభాగం మరియు సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టూడెంట్ సపోర్ట్ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.
విద్యార్థులకు మానసిక ఆరోగ్య అవగాహన మరియు కౌన్సెలింగ్ కేంద్రం దక్షిణ ప్రాంగణంలో పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కౌన్సిలింగ్ సెంటర్ లు అన్ని ప్రాంతాలకు విస్తరించాలని ఆకాంక్షించారు. ప్రస్తుత తరుణంలో శారీరక ఆరోగ్యం బాగుండేలా చూస్తున్నాం కానీ మానసిక ఆరోగ్యం కూడా చాలా ముఖ్యం అని అన్నారు. స్టూడెంట్ సపోర్ట్ కౌన్సిలింగ్ సెంటర్ క్యాంపస్ విద్యార్థులకు దొరికిన సదావకాశమని, ఇక్కడి నుంచి గ్రామాలకు సైతం విస్తరించాలన్నారు. విద్యార్థులకు మంచి మార్గాన్ని చూపేలా సెంటర్ పని చెయ్యాలన్నారు.
సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ రాజేందర్ మాట్లాడుతూ, యూనివర్సిటీ , సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ తో కలిసి పని చేయడానికి కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయన్నారు. ఈ కౌన్సెలింగ్ సెంటర్ ద్వారా విద్యార్థులు భవిష్యత్ వైపు దృష్టి పెట్టేలా ప్రయత్నం చేస్తామన్నారు.ఏ పరిస్థితి నైనాఎలా ఎదుర్కోవాలో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు.










విద్యార్థుల శారీరక,మానసిక ఆరోగ్యం కు సంబంధించి మెరుగుపరిచే అన్ని వనరులను అందిస్తామన్నారు. యోగ , ఫిట్నెస్ క్లాస్ లు, హెల్త్ క్యాంప్ లు నిర్వహిస్తమన్నారు. ఇక్కడ అమ్మాయిలు ఎక్కువ ఉన్నారు కాబట్టి వారి సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాల రూపకల్పన చేస్తామన్నారు.

**మానసిక నిపుణులు డా.రవితేజ మాట్లాడుతూ..**

నేటి యువతలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగాయని తెలిపారు. మానసిక ఆరోగ్యం నేటి ప్రధాన సమస్యగా ఉందన్నారు.ప్రేమతో మాట్లడగలిగిన వారందరూ కౌన్సిలర్ కావొచ్చు కాబట్టి సోషల్ వర్క్ విద్యార్థులకు ఈ రంగంలో చాలా భవిష్యత్ ఉందన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కల్తీ కల్లు వల్ల 80 శాతం మంది ప్రజలకు ప్రభావం చూపిస్తుంది అన్నారు. దాంతో మానసిక ఆరోగ్యం నశిస్తుందని వారిని కల్తీ కల్లుకు బానిసైన వారిని బయటపడేసే అవకాశం సోషల్ వర్క్ విద్యార్థులకు ఉందన్నారు. కామారెడ్డి జిల్లా మానసిక వైద్యాధికారి డా. జి.రమణ మాట్లాడుతూ, మనకు వచ్చే ప్రతీ భావోద్వేగాన్ని సమతుల్యంగా ఉంచుకుంటేనే మానసికంగా ఆరోగ్యంగా ఉన్నట్టు అన్నారు. మన పట్ల చుట్టూ పక్కల వారికి సామాజిక సాంగత్యం ఉండాలి అన్నారు. మానసిక ఆరోగ్యమే నిజమైన ఆరోగ్యం అన్నారు. హెల్ప్ లైన్ సెంటర్ అవసరం లేకుండా మానసిక ఆరోగ్యం ను కాపాడు కోవాలన్నారు. చిన్న సమస్యలని వదిలేస్తే భవిష్యత్ లో మానసిక అనారోగ్యానికి దారి తీస్తాయన్నారు. క్రమశిక్షణ , నిరంతర శ్రమ ఉంటే మానసికంగా ఆరోగ్యంగా ఉండగలమని, మన లక్ష్యం పట్ల పూర్తి స్థాయి కృషి ఉంటే జీవితంలో ఏదైనా గెలువచ్చని తెలిపారు. మొబైల్ ఫోన్ కమ్యూనికేషన్ కోసం మాత్రమే ఉపయోగించాలి కానీ అదే పనిగా వినోదం కోసం కాదని గుర్తుచేశారు. ఒక సమస్య వస్తే కుంగిపోకుండా,మొదట్లోనే దీన్ని గుర్తించాలన్నారు. అలా ఐతే ఆత్మహత్య ఆలోచనలు ఆపగలుగతామన్నారు.. ఇవి ముఖ్యంగా యువతలో పెరుగుతున్నాయని వీటిపై అవగాహన పెంచుకుంటే దూరంగా ఉంచొచ్చని తెలిపారు. ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు విద్యార్థులు నడుం బిగించాలని తెలిపారు.
గొప్ప ఆలోచనలు కలిగిన వ్యక్తులతో ఉంటే గొప్ప ఆలోచనలు వస్తాయని, భవిష్యత్ పట్ల ఆశాభావంతో మెల్గవచ్చన్నారు. విశాల మనస్తత్వంతో ఉన్న వాళ్ళతో ఉండాలి కానీ సంకుచిత మనస్తత్వం ఉన్న వాళ్ళతో దూరంగా ఉండాలి పేర్కొన్నారు. ఎటువంటి సమస్యలకైనా భయపడొద్దనీ విద్యార్థులకు సూచించారు. నిరంతరం నైపుణ్యాలను పెంచుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం
సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, ఈ కౌన్సెలింగ్ కేంద్రం ను పెట్టడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న సోషల్ వర్క్ విభాగం మరియు సూర్య ఆరోగ్య సంస్థ లకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకొని ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవడమే కాకుండా సమాజం పట్ల సుహృద్భావ వాతావరణం ఏర్పరచాలన్నారు. ఏదైనా సమస్యల్లో అంటే వెంటనే విద్యార్థులు కౌన్సెలింగ్ కేంద్రం ను సందర్శించి , పరిష్కరించుకోవాలని తెలిపారు. సోషల్ వర్క్ విద్యార్థులు మంచి కౌన్సిలర్ లుగా ఎదగాలని సూచించారు.
ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి అధ్యక్షత వహించగా , సోషల్ వర్క్ విభాగా దిపత డా.అంజయ్య బందెల కౌన్సిలింగ్ సెంటర్ కార్యకలాపాలను వివరించారు. ఈ కార్యక్ర మంలో సోషల్ వర్క్ విభాగం అధ్యాపకులు డా.యాలాద్రి, డా.నర్సయ్య, డా.రమాదేవి, జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్, బాలికల హాస్టల్ వార్డెన్ డా.సునీత, ఎపిఆర్ ఓ డా. సరిత పిట్ల, అధ్యాపకులు డా. జి లలిత, డా.హరిత, డా.నారాయణ, దిలీప్, డా.కిషన్, డా.కనకయ్య, శ్రీకాంత్,ఆఫ్రిన్, డా.సునీల్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తి ఎంతో గొప్పది.



**వేగుచుక్క న్యూస్: ఉస్మానియా యూనివర్శిటీ, మార్చి 13:**

భగత్ సింగ్ స్ఫూర్తి ఎంతో గొప్పదనీ, డ్రగ్స్ నిర్మూలనకు విద్యార్థులు, యువత పాటుపడాలనీ
ఓయూ ఏసిపి జగన్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భగత్ సింగ్ యువజనోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గురువారం ఓయూ సి గ్రౌండ్ లో మూడవరోజు జరుగుతున్న సెమీఫైనల్ క్రికెట్ మ్యాచ్ ను ఏసిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఎస్ ఎఫ్ ఐ చేస్తున్న కార్యక్రమాన్ని అభినందించారు. డ్రగ్స్ నిర్మూలన కోసం పాటుపడాలని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తి గొప్పదని దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కల్పించే కార్యక్రమం మంచిదని అన్నారు. అనంతరం సీఐ రాజేందర్ బౌలింగ్ వేయగా ఏసిపి జగన్ బ్యాటింగ్ చేసి క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు.

**భగత్ సింగ్ వారసత్వాన్ని ముందుకు తీసుకు వెళుతున్న ఎస్.ఎఫ్.ఐ, డివైఎఫ్ఐ : ప్రొఫెసర్. కాసీం .**

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. కాసీం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సే నోటు డ్రగ్స్ అనే కార్యక్రమం తీసుకోవడం మంచి అభినందనీయం యం ఆరు. భగత్ సింగ్ జీవితం అందరూ చదవాలని అన్నారు. భగత్ సింగ్ జలియన్ వాల్ బాగ్ సంఘటన చూసి చలించి ఎలాగ అయినా ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావాలని నిర్ణయించుకున్నారని అన్నారు. భగత్ సింగ్ చరిత్ర వక్రీకరణలు అవుతుందని, హింసాత్మక వాదిగా చిత్రీకరిస్తారని, అసెంబ్లీ లో బాంబ్ వేసే సమయంలో బ్రిటిష్ వాళ్ళను చంపే అవకాశం ఉండి కూడా కేవలం పొగ బాంబ్ వేశారని అన్నారు.
పాలక వర్గాలు దేశంలో డ్రగ్స్ వ్యాపారం కి సపోర్టుగా ఉన్నాయని, వాటిని వదిలి యువత మత్తులో ఉంచి దోపిడీ చేస్తున్నారని అన్నారు. క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. ఓడిన గెలిచిన స్పోర్టివ్ గా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి, హైదరాబాద్ కార్యదర్శి అశోక్ రెడ్డి, లెనిన్, డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు జావీద్, హాస్మి, బాబు రమ్య, స్టాలిన్, హస్మిత, రాజయ్య, మహేందర్, దేవేందర్, స్టాలిన్ తదితరులు పాలొగొన్నారు.

**డ్రగ్స్ నిర్మూలనకు విద్యార్థులు, యువత పాటుపడాలి.**

**ఓయూ ఏసిపి జగన్ పిలుపు.**

**ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భగత్ సింగ్ యువజనోత్సవాలు.**

# నగరంలో ఘనంగా కామ దహనం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 13:**

హెూలీ పండుగను పురస్కరించుకునీ గురువారం నగరంలో కామదహనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో కామదహనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద వచనాలు పటిస్తూ, కాముని దహనం చేశారు. మహిళలు కాముని చుట్టూ నీటితో ప్రదక్షణలు చేశారు. శుక్రవారం హెూలీ పండుగను నిర్వహించుకోవాలని నిర్వాహకులు సూచించారు.

**వినాయక్ నగర్, న్యూ హౌసింగ్ బోర్డు కాలనిలో...**

వినాయక్ నగర్, న్యూ హౌసింగ్ బోర్డు కాలనిలో కామ దహనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాలని వాసులు పాల్గొన్నారు.

**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో...**

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కామ దహనం కార్యక్రమం సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రామ కృష్ణ, శేఖర్, ట్రెజరర్ సందీప్, జర్నలిస్టు లు కుంచం వెంకటేష్, ప్రమోద్, ఆంజనేయులు, ఇంగు శ్రీను, రవిచరణ్ , తదితరులు పాల్గొన్నారు.







# కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్

బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్ , నటి శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి బీటౌన్‌లో ప్రచారం జరుగుతోంది. కార్తిక్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. ఇదిలాఉండగా, తమ ఇంటికి ఎలాంటి అమ్మాయి కోడలిగా రావాలో తెలియజేస్తూ కార్తిక్ ఆర్యన్ తల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఐఫా' వేడుకల్లో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ కాబోయే కోడలి గురించి ప్రశ్నించారు. 'ఒక మంచి వైద్యురాలు మా ఇంటికి కోడలిగా రావాలని మేమంతా కోరుకుంటున్నాం' అని ఆమె తెలిపారు.నటిగా రాణిస్తోన్న శ్రీలీల.. ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోన్న విషయం తెలిసిందే. చదువుతోపాటే కెరీర్‌లోనూ కొనసాగడంపై ఎన్నో సందర్భాల్లో ఆమె ఆనందం వ్యక్తంచేశారు. కార్తిక్ – శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ హీరో తల్లి వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. శ్రీలీలను ఉద్దేశించే ఆమె ఈ వ్యాఖ్యలు చేశారని పలువురు భావిస్తున్నారు. దక్షిణాదిలో హీరోయిన్‌గా గుర్తింపుతెచ్చుకున్న శ్రీలీల.. బాలీవుడ్‌లో తన సత్తా చాటుకునేందుకు సిద్ధమయ్యారు. అనురాగ్ బసు దర్శకత్వంలో ఆమె ఓ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో కార్తిక్ ఆర్యన్ హీరోగా నటించడం విశేషం. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే కార్తిక్ – శ్రీలీల మధ్య పరిచయం ఏర్పడిందని.. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతమంది మాట్లాడుతున్నారు. మరికొంతమంది మాత్రం వాళ్లది కేవలం స్నేహం మాత్రమేనని.. ఆ స్నేహంతోనే ఆమెను ఆయన ఇంటికి ఆహ్వానించారని అనుకుంటున్నారు. మరోవైపు, ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన ఈ డేటింగ్ కథనాలపై నటీనటులు ఎక్కడా స్పందించలేదు. గత ఏడాది వరుస చిత్రాలతో బిజీగా ఉంది. అలాగే పరాజయాలు చవిచూసింది. అయినా ఆఫర్లకు కొదవేం లేదు. ఇప్పుడు కూడా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అరడజను సినిమాలున్నాయి. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతుందనీ, డేటింగ్ చేస్తుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. కార్తిక్‌తో కలిసి ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. అయితే ఈ గాసిప్పులపై శ్రీలీల ఎక్కడా స్పందించలేదు.






# రాబిన్‌హుడ్‌లో క్రికెటర్ డేవిడ్ వార్నర్



హిట్టు ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు నటుడు నితిన్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నాడు. భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. యితే సినిమాలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ నటించబోతున్నాడని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. డేవిడ్ ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. అయితే రాబిన్ హుడ్ ప్రమోషన్స్‌లో డేవిడ్ వార్నర్ కూడా పాల్గొంటాడని దర్శకుడు వేణు తాజాగా తెలిపాడు. ఇక డేవిడ్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొంటాడ లేదా నేరుగా ప్రీ రిలీజ్ వేడుకకు వస్తాడా అనేది తెలియాల్సి ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# ఓటీటీలోకి ముఫాసా

హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' ఓటీటీలోకి రాబోతుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ అప్‌డేట్‌ని ప్రకటించారు. 'ది లయన్ కింగ్' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్

# ఇండస్ట్రీకి వచ్చి సెటిల్ కానివారికి అండ

## కిరణ్ అబ్బవరం హామీ

యువ కథనాయకుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం దిల్‌రుబా. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ ధిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ వేడుకలో కిరణ్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీకి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుంటానని తెలిపాడు. హైదరాబాద్‌లోని కృష్ణ నగర్‌కి నేను వచ్చినప్పుడు నాతో పాటు 50 మంది ఉండేవాళ్లం. అందరం కలిసి పనిచేయాలని చెప్పి బావార్చి దగ్గర కలిసేవాళ్లం. స్టోరీలు చెప్పుకునేవాళ్లం. అయితే రోజురోజుకి మా సంఖ్య తగ్గి 50 నుంచి 10కి పడిపోయింది. ఇప్పుడయితే ఇద్దరు ముగ్గురు కూడా కనిపించట్లేదు. దీనికి కారణం ఏంటి అంటే అవకాశాలు రావడం. అవకాశం వచ్చిన వాళ్లు ఇక్కడనే సెటిల్ అవుతారు. కానీ అవకాశాలు రాకుండా అలానే మిగిలిపోయిన వాళ్లు ఇంటికివెళ్లిపోతున్నారు. సినిమాలు అంటే పేరెంట్స్‌కి కూడ నమ్మకం లేదు. అందుకే ఇండస్ట్రీ వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుండాలి అనుకుంటున్నాను. నేను ఇప్పుడు చిన్న హీరోనే కానీ నాకు తోచినంతా సాయం చేయడం చేస్తాను. ప్రతి సంవత్సరం సినిమా అంటే పిచ్చి ఉండే 10 మంది వ్యక్తులకు నేను ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఆదుకుంటాను. కొత్త వారిని ఇండస్ట్రీలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. నా సినిమాలలో కూడా కొత్తవారికి అవకాశం ఇవ్వమని నిర్మాతలను అడుగుతాను. నాకంటే టాలెంట్ ఉన్నవాళ్లు చాలామంది బయట ఉన్నారు.






# సినిమా ప్రచారంలో హీరోల కొత్త పుంతలు

తెలుగు సినీ నటులు, కథానాయకులు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి దొరికిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నారు. ఎంత వీలైతే అంత.. ఎన్ని రకాల దారులుంటే అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో నిర్మించినంత మాత్రాన సినిమాలు ఆడేస్తాయనుకోవడం పొరపాటు. ఈ సంక్రాంతికి విడుదలైన 'గేమ్ ఛేంజర్'లో స్టార్స్‌కు కొదవలేదు. నిర్మాణం విషయంలో రాజీపడలేదు. అయినా ప్రేక్షకుడికి నచ్చలేదు. అదే సమయంలో తక్కువ బడ్జెట్‌తో విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' కాసుల వర్షం కురిపించింది. సంక్రాంతి సందర్భంగా టెలికాస్ట్ అయిన ప్రతి టీవీ ప్రోగ్రామ్‌లో వీరిదే సందడి. అగ్ర కథానాయకుడు వెంకటేశ్ తన సినీ కెరీర్‌లో ఏ సినిమాకు చేయని రీతిలో ప్రచారం చేశారు. వేదికలపై డ్యాన్స్‌లు వేశారు.. టీమ్‌తో కలిసి క్రికెట్ ఆడారు.. రీల్స్ చేశారు.. దానికి తోడు ప్రేక్షకులను సినిమా ఎంటర్‌టైన్ చేయడంతో బాక్సాఫీస్ వద్ద రూ.300కోట్లు వసూలు చేసింది. అది కూడా తెలుగు మూవీగా
వసూళ్లు రాబట్టడం విశేషం.
ప్రస్తుతం ఓటీటీలు రాజ్యమేలుతున్న సమయంలో తమ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి యువ కథానాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఏ అవకాశాన్ని వదిలి పెట్టడంలేదు. సినిమా విడుదలయ్యే వరకూ దాని గురించి మాట్లాడుకునేలా చేస్తున్నారు. నాని నిర్మాణ భాగస్వామిగా వస్తున్న చిత్రం 'కోర్ట్'. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల జరిగిన కార్యక్రమంలో 'కోర్ట్' నచ్చకపోతే నా హిట్ 3 చూడొద్దు' అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. కంటెంట్‌పై ఆయనకున్న నమ్మకం అది. 'దిల్‌రుబా' కోసం కిరణ్ అబ్బవరం బైక్‌ను బహుమతిగా ఇచ్చారు. '÷ట్స్ నచ్చకపోతే నన్ను చితగ్గొట్టండి' అని నిర్మాత రవి అంటున్నారు. ప్రేక్షకుడిని థియేటర్ వరకూ రప్పించడం కంటే పెద్ద సవాల్ ఏదీ లేదిప్పుడు. అందుకు చిత్ర బృందాలు తమ వంతు ప్రయత్నం చేస్తున్నాయి. అగ్ర కథానాయకులు, దర్శకుల సినిమాలకు ప్రచారం పెద్దగా అవసరం లేదు. అలాగని, వాళ్లు చూస్తూ కూర్చోరు. దర్శకుడు రాజమౌళిని తీసుకుంటే, ఆయన సినిమా మొదలైన దగ్గరి నుంచి విడుదలయ్యే వరకూ నిత్యం వార్తల్లో ఉంటుంది. సాధారణంగా రాజమౌళి సినిమా ప్రారంభానికి ముందు దాని గురించి కాస్త వివరాలు చెబుతారు. ఈసారి మహేశ్‌బాబుతో చేస్తున్న మూవీ మొదలు పెట్టిన తర్వాత ఇప్పటివరకూ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇది కూడా రాజమౌళి స్టకరాటజీ అయి ఉండవచ్చు. అల్లు అర్జున్ 'పుష్ప1'కు చేసిన మిస్టేక్ 'పుష్ప2' విషయంలో చేయలేదు. చిరంజీవి, బాలకృష్ణ వంటి హీరోలు వేదికలపై సుదీర్ఘ ప్రసంగాలతో అలరిస్తారు. తమిళ హీరోలు సూర్య, కార్తి, విక్రమ్, ధనుష్, శివకార్తికేయన్ తదితరులు